60th Year of Publication వజ్రోత్సవ సంవత్సరం

# జమీన్‌రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు

మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీనివాసమూర్తి

ESTD. 1930
Regd. No. H. NL. 18
సంపుటి 60 సంచిక 28
14-7-1989
నెల్లూరు
శుక్రవారం
12 పేజీలు రూ 1.50

# సింగు శల్య సారథ్యం చేశాడా?

(హైదరాబాదు వృత్తాంతం)

వాళ్ళు పిళ్ళుకూడా ఢిల్లీయాత్ర చేసి వచ్చారు. అగ్రనాయకులకు వాళ్ళు తమ వాదం వినిపించారు; పీళ్ళు తమగోడు చెప్పుకున్నారు. పీళ్ళు-అంటే జగన్నాథ కేశవ వెంకటస్వామాదులు. తమకు సగభాగం కావాలన్నారు; పీడ.రోశయ్య మోహనాదులు. పీసీసి అధ్యక్షుని కష్టసుఖాలు విన్నవించుకున్నారు. రాష్ట్రానికి సంబంధించిన అగ్రనాయకుల సలహాసంఘం రెండురాయబార వర్గాలకు చెవిలో ఏమి వూదిపంపిందో సరిగా వెల్లడికావడంలేదుగాని, వీరి రాకపోకల అనంతరం రాజధాని కాంగ్రెస్ వర్గాంలో అనేక వూహాగానాలు వదంతులు వినబడుతున్నాయి.



పోయినచోటంతా చుక్కెదురే!

ప్రదేశ్ కాంగ్రెస్ విషయంలో పొరపాటుచేశామనే గుర్తింపు ఢిల్లీ నాయకులకు కలిగినట్లు చెప్పుకుంటున్నారు. చెన్నారెడ్డిని గూర్చి, ఆయన శక్తిసామర్థ్యాలు, స్వభావ ఆరోగ్యాలనుగూర్చి సలహాసంఘ సభ్యులేకాదు, కేంద్రంలోని ఆంధ్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు ప్రధాని రాజీవ్‌గాంధీకి బ్రహ్మాండంగా చిత్రించి చెప్పారని అనుకొంటున్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ఇన్‌ఛార్జి అయిన కె. ఎన్. సింగ్ శల్యసారథ్యంగావించారని ప్రత్యేకంగా ప్రస్తావించుకుంటున్నారని తెలిసింది. ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే, హెచ్. కె.ఎల్ భగత్‌వగైరాలే తాము తప్పుత్రోవ పట్టించబడినామని ఇప్పుడు విచారిస్తున్నారంటున్నారు. నియమితుడైన ఈ కొద్ది

—కొరవ 7 వ పేజీలో

- 11 జిల్లా కాంగ్రెస్ సంఘాల మార్పుకు ప్రధాని అంగీకారంలేదా?
- అసమ్మతివాదులతో సర్దుబాటుతప్ప చెన్నారెడ్డికి మార్గాంతరం లేదా?
- చివరకుచెన్నారెడ్డిగారే తనకుతానుగా విషమించే పరిస్థితులు కల్గుతాయా?
- ఢిల్లీ తన పొరపాటును గుర్తించిందా?

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు గొప్ప సదవకాశం!

కేవలం రూ. 250/-లు చెల్లించి
(ఫైనాన్స్ మరియు హ్యాండ్లింగ్ ఛార్జీల నిమిత్తం)
అవంతి మోపెడ్ పొందండి.

*లైఫ్ టాక్స్ రిజిస్ట్రేషన్ ఇన్సూరెన్సులతో

*36 సులభవాయిదాలలో చెల్లించే సౌకర్యం.




షా బ్రదర్స్ నెం.1, ఆచారిస్ట్రీట్, నెల్లూరు.

SOLD & SERVICED BY:
Expo Machinery Limited
40-7-6/A, DONKA ROAD, MOGALRAJAPURAM,
VIJAYAWADA-520010, PHONE: 63796.



నిమ్మకూరులో 'తెలుగువీధి'



వెంకటేశ్వర ఆలయ కళ్యాణ మండపం



రెసిడెన్షియల్ కాలేజీ హాస్టలు



20 వేలు మింగిన ఒక శంకుస్థాపన ఫలకం

# పుట్టిన వూరు రుణం తీర్చుకుంటున్నాడు!

కృష్ణాజిల్లా నిమ్మకూరు ఈనాటికీ అరేక్షనాకే ప్రఖ్యాతి వచ్చింది. తెలుగు విజేత ఎన్టీ రామారావు స్వగ్రామం కావడం దాని ఖ్యాతికి మొదటి కారణం. అప్పుడు అందరినోళ్ళలో నానుతుండినమాటంను ఒక్క గ్రామాభ్యుదయ వ్యవస్థ ద్వారుకారకుడు ముఖ్యమంత్రి శ్రీ రామారావుకి వ్యతిరేకి అయిన అపూర్వ కరణం అని! అపూర్వ ఖ్యాతికి రెండవ కారణం అది. ఇక ఇప్పుడు నరే కోట్లాది రూపాయల ఖర్చుతో 'రామ' రాజ్యంగా అభివృద్ధి చెందుతున్న గ్రామం కావడం నిమ్మకూరు ఖ్యాతికి మూడవ కారణం. ఎన్ని గ్రామాలు ఇన్నివిధాల ప్రఖ్యాతమవుతాయి చెప్పండి?

అప్పుడు అందరి నోళ్ళలో నానిన వ్యవహారమన్నామే, ఆ పూజారు కథ ఇదీ: రామారావుగారు అపూర్వ అభివిలు వైనభూమి అరవై సెంట్లుకాటేలు ఆక్రమించుకున్నారట. చూరీ మూరవట్లు పోకుండా ఆకరణం దాన్ని 'బుక్' చేశారట. దానితో ఆయనమీద ఎన్టీఆర్ ఆగ్రహించారట. ముఖ్యమంత్రి అయినతర్వాత చేపట్టిన ప్రతీకార కార్యక్రమాల్లో ఆ కర ణానికి పుర్వాసన చెప్పించడమేకాకుంగా ఆ ద్వేషంతో ఆ వ్యవస్థనే రద్దుచేశాడనేది అనాడు వ్యాప్తిలోవుండిన వదంతి. ఇది రామారావుగారి వ్యతిరేకులు వ్యాపింపజేసిన పుక్కిటికథో, అందులో కాస్తయినా వాస్తవముందో తెలియదు. ఒక్కటిమాత్రం

## 'రామ'రాజ్యంలో ఒకవూరు- నిమ్మకూరు

యథార్థం.-అరవై సెంట్ల ప్రభుత్వభూమి రామారావుగారి ఆధీనంలోవుండింది. ఆ విషయం అప్పుడు శాసనసభ, శాసన మండలిలోకూడా గొడవైంది!

ముఖ్యమంత్రులు, మంత్రులు తమ తమ స్వగ్రామాల అభివృద్ధివిషయంలో ప్రత్యేక శ్రద్ధవహించడం కొత్తేమీకాదు. మంత్రివర్యులే కాదు మండలాధిపతులు కూడా యథాశక్తి తమవూరికి మేలు తల

-కొరవ 8వ పేజీలో




## పినాకిని తీరం

### అది ప్రజాభిప్రాయం

ఈ సంచిక 4 పేజీలోని 'రసిక్' గేయాన్ని చదవండి; జిల్లాపేరు మార్పు సమస్యపై ముమ్మాటికీ ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబింపజేస్తున్న గేయం అది. విద్యార్థికులు, మామూలు విద్యావంతులేకాదు, రాగద్వేషరహితంగా నిష్పాక్షికంగా ఆలోచించగలిగిన నెల్లూరుమండల పౌరుల విశ్వితాభిప్రాయం అది.

'రసిక్' వుద్యోగరీత్యా మండలాంతరానవున్న మేధావి; రాజకీయవాదికాదు; ఏ సమస్యనైనా మంచిచెడుల కోణంనుండి పరిశీలించడం తప్ప, ఏ రాజకీయ సిద్ధాంతానికీ, పార్టీకి, ఖచ్చితమైన అభిప్రాయాలకు కట్టుపడని స్వేచ్ఛాజీవి 'రసిక్'. జిల్లాకు వెలుపలవుండి, జిల్లాపేరుకు సంబంధించి ఇటీవల నెల్లూరు అఖిలపక్ష సంఘం చేసిన తీర్మానాన్ని పత్రికలలోచదివి ప్రతిస్పందించిన నెల్లూరీయుని అభిప్రాయంగా వ్రాసిన గేయం 'రసిక్'ది. అందులో జిల్లాపేరు మార్చకూడదనే ఆయన వాదం అర్థవంతమైంది, సముచితమైంది, సమర్థనీయమైంది.

ఈ సమస్యపై అనేక సార్లు నేను వ్రాశాను; ఏనాడో శతాబ్దాలుగావున్న నెల్లూరు పేరును మార్చడం వాంఛనీయంకాదని వెలిబుచ్చాను. రాష్ట్రీయనాయకుడైన త్యాగమూర్తి శ్రీరాములును ఒక జిల్లాకుపరిమితంచేయడం ఆయనపట్ల అపచారం గావించడమేనని కూడా నా అభిప్రాయంగా వ్యక్తీకరించాను. వున్నమాట దాపరికం లేకుండా చెప్పడం వ్యక్తిరేకతను కొనితెచ్చుకోవడంగా వుంటుందిగాని, ఈ సమస్యను అసలు అఖిలపక్ష సంఘం చేపట్టడం వల్ల దానికున్నబలము, విలువకూడా తగ్గిపోతాయి. ఈ విషయంలో నా అభిప్రాయాలు ప్రజాభిప్రాయానికి అనుగుణంగా వున్నాయా, ప్రతికూలంగా వున్నాయా అని నిర్ధారించుకోవడానికి గతవారం పది రోజులనుండి నాకు తటస్థపడిన వివిధరంగాలకుచెందిన ముఖ్యులను ఈ సమస్యపై వారి అభిప్రాయాలు అడుగుతున్నాను. ఇంకా చెప్పవలసివస్తే, కొన్ని ప్రధాన రాజకీయపార్టీల నాయకుల అభిప్రాయాలు కూడా తెలిసికొన్నాను. రాజకీయనాయకులకు ఇటువంటిసమస్యలు అతి సున్నితంగా వుంటాయి. నిజాభిప్రాయం వేరుగావుంటుంది; దాన్ని బహిరంగంగా వెలిబుచ్చడం రాజకీయంగా నష్టదాయకం కాబట్టి సాధ్యమైనంతవరకు మౌనం వహిస్తారు. అందువల్ల పేర్ల వెల్లడించడం భావ్యంగావుండదు. అసలు వుద్దేశ్యం నా అభిప్రాయాలు సరైనవా కావా అని నిర్ధారించుకోవడమేకాబట్టి, వారి అభిప్రాయాలు తప్ప పేర్లు తెల్పడం ముఖ్యమని నేను భావించడంలేదు. కాని నేను తెలిసికోగలిగినంతవరకు ఒక్కడు కూడా మినహాయింపులేకుండా, జిల్లాపేరు మార్పును తీవ్రంగా వ్యతిరేకించారు. ఒక విద్యార్థికుడైతే అన్నారుగదా - ఆ ఆలోచనే 'స్టుపిడ్' అని అన్యంత పదునైన పదాన్ని తప్పుకోకుండా వాడారు. జిల్లాపేరు మార్చకూడదనదంలో నా అభిప్రాయాలుగా పేర్కొన్నాను చూడండి, ఆ మాటించిని అందరూ తమంతటతాముగా చెప్పారు. ఎక్కడోవున్న 'రసిక్' కూడా ఆ అభిప్రాయాన్నే ప్రకటిస్తున్నారు.

శ్రీరాములు గారంటే పూజ్యభావం లేనివారు లేరు. అనుపమానమైన ఆయన త్యాగాన్ని కొనియాడనివారుండరు. ఆయన స్మృతిచిహ్నంగా నెల్లూరులో ఏదైనా శాశ్వతమైన భూరిభవనాన్ని నిర్మించడమో; ప్రజోపయోగ సంస్థను నెలకొల్పడమో; శ్రీరాములుగారి జీవితాన్ని గూర్చి, సిద్ధాంతాలనుగూర్చి పుస్తకాలు

—కొరవ 11వ పేజీలో

ముదివర్తిపాళెం పిహెచ్‌సి ఘోరం

# నర్సుచేత అబార్షన్ చేయించి పాతికేళ్ల యువతి ప్రాణంతీశారు!

ఇందుకూరుపేట మండలం దాముదు పాళెంకు చెందిన ఏలూరు మారెమ్మ అనే పాతికేళ్ల యువతి 7 తేది మరణించింది. భర్తతో తగ్గాదాలు రాగ అప్పుడు చేసుకొని తెంచేయ్యగా అమెలందరు ఇంటనే వుంటున్నారట. ఆయితే ఇటీవల ఆమె గర్భందాల్చింది. ఇది తెలిసి, ముదివర్తి పాళెం ఆరోగ్యకేంద్రంలో ఒక ఎ.ఎన్.ఎం. దగ్గర గర్భస్రావం చేయించారట. ఆయితే సక్రమమైన వైద్యసౌకర్యం లేనందువల్ల ప్రాణాలకే ముప్పువచ్చింది. నెల్లూరు జూబిలి ఆస్పత్రికి చేర్పించారట కాని ప్రయోజనం లేకుండాపోయింది.

అర్హత కల్గిన లేడీ డాక్టర్ జరిపించవలసిన గర్భస్రావాన్ని ఒక సాధారణ ఎ.ఎన్.ఎం. ఎందుకుచేసింది? ఆస్పత్రిలో డాక్టరులేరా? వుంటే అజాగ్రత్త ఎందుకు? అసలు ఎ.ఎన్.ఎం.ల ద్వారా ఇటువంటి ప్రమాదకర చికిత్సలు జరిపించడం ఇది మొదటిసారా, లేక అక్కడ అలవాటుగా జరిగిపోతున్నదా? ఉన్నతాధికారులెవరైనా దర్యాప్తు జరిపించి, భవిష్యత్తులో ఇటువంటి ఘోరాలు జరగకుండా నివారించడం అవసరం.

## మైపాడు టీచర్‌కు సన్మానం

మైపాడు ఎలిమెంటరీస్కూలు హెడ్మాస్టరు శ్రీ ముక్కపాటి కోటయ్య రిటైరౌతున్న సందర్భంగా మైపాడు ప్రాంతం టీచర్లు 8 తేది చిన్న సన్మానసభ జరిపారు. ఇందుకూరుపేట మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి సభాధ్యక్షత వహించారు. ఎం.డి.ఒ. శ్రీ బసవనాగయ్య, మైపాడు, జగదేవిపేట గ్రామసర్పంచ్‌లు మాట్లాడారు. శ్రీ కింగ రాజు వెంకటరామయ్యపంతులు పంచరత్నాలు చదివారు. కోటయ్యగారికి ఉపాధ్యాయులు ఒక కాలుక్యులేటర్, ఒక స్టీలు పాత్ర బహూకరించారు.

## జిల్లావార్తలు

## కూలిపోయే గిడ్డంగికి అండగా కొత్తపాఠశాల నిర్మాణం

ఇందుకూరుపేట మండలం రాముడు పాళెం మజరా శ్రీ వెంకటేశ్వరపురంలో ఒక శిథిలమైన చిత్తనాం గోదాముకు ఆనించి ఎలిమెంటరీస్కూలు కడుతున్నారట. గోడలు బీటలువారివుంటే, వాటిని పట్టించుకోకుండా పైన స్లాబుమాత్రం పోస్తున్నారట. మంచి వానలు కురిసి, గోడలు నానితే కొత్తస్లాబు కూడా కూలిపోవడం ఖాయమంటారు గ్రామస్తులు.

పైగా ఈ స్కూలు భవనానికి గాలి వెలుతురు వచ్చే అవకాశంకూడా లేదట. సంబంధిత అధికారులు పరిశీలించి, నిర్మాణ స్థలాన్ని, డిజైను పునఃపరిశీలించాలని శ్రీ బి. రామసుబ్బారెడ్డి కోరుతున్నారు.

## విడవలూరు పోస్టుమాస్టర్ నిజాయితీ

విడవలూరు - సబ్‌పోస్టుమాస్టరు శ్రీ దాసరి పెంచలయ్య తనకు దొరికిన రు. 415 ల నగదు, రెండుసవర్లగొలుసు భద్రంగా దాని యజమానులకు అప్పజెప్పి గ్రామస్తుల ప్రశంసలకు పాత్రులైనారు.

శ్రీమతి హేమలత అనే టీచరు రిజిష్టర్ లెటర్ పోస్టుచేయడానికి పోస్టాఫీసుకువచ్చి పర్సు కిటికీలోపెట్టి మర్చిపోయి వెళ్ళిపోయిందట. ఆ తర్వాత కలదెలుసుకొని వచ్చేసరికి దానిని శ్రీ పెంచలయ్య భద్రంగా దాచిపెట్టి వుంచినారు. పెంచలయ్యను అభినందించనివారులేరని విడవలూరు గ్రామస్తుడు శ్రీ బి. రమణయ్య వ్రాస్తున్నారు.

## కావలి మునిసిపలాఫీసుపై విజిలెన్స్ అధికార్ల దాడి

కావలి మునిసిపలాఫీసుపై 8 తేది విజిలెన్స్ అధికార్లు దాడిచేసి రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. మాజీ మునిసిపల్ కమీషనర్ శ్రీ తోట వెంకటరత్నం

-కారవ 8 వ పేజీలో

# ఎవరి కళ్లు కప్పడానికి ఈ టెండర్ల ప్రహసనాలు?

10 తేది జరిగిన నెల్లూరు మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో 3 కోట్లకు పైబడిన పనులకు టెండర్లు ఆమోదించారు. మొత్తం 828 టెండర్లు; 94 పేజీల అజెండా; ఒక్కగంట అయినా చర్చ జరగకుండా యధాతథంగా ఆమోదమైపోయింది.

ఈ టెండర్లలో 90 శాతం రోడ్ల పనులే. ఒక్కొనవిధూరా రోడ్లకు కల్వర్టులు నిర్మించటం, రోడ్ల ప్రక్కన మురుగు కాలువలు కట్టడం వంటి పనులు. నెల్లూరు హోల్మొత్తంమీద రోడ్లకోసం టెండర్లు పిలవని ప్రాంతమే లేదనడం అతిశయోక్తి కాదు. బాలాజీనగర్‌లో కూడా రోడ్ల ప్రక్కన సిమెంట్ కాంక్రీట్ పేవ్‌మెంట్లు కడతారట; సరస్వతి నగర్‌లో బిటి రోడ్లు వేస్తారట; ఉస్మానపాళెంలో ఏకంగా సిమెంట్‌రోడ్లే వేస్తారట.

ఈ టెండర్ల జాబితా చదువుతూంటే నెల్లూరుకు ఎంత అదృష్టంపట్టిందా అన్పిస్తుంది. పాతటౌను, కొత్తటౌను అనేభేదా లేకుండా ఎక్కడబడితే అక్కడ తారు రోడ్లు, సిమెంట్‌రోడ్లు, నాపరాయిరోడ్లు, సిమెంట్ కాంక్రీట్ పేవ్‌మెంట్లు నిర్మించివేస్తే టౌను రూపలావణ్యాలు ఎంత పెరిగిపోతాయి చెప్పండి? న్యూఢిల్లీ నగరాన్నో, న్యూయార్క్ సిటీనినో చూసి మురిసిన మన నెల్లూరులోకూడా చూద్దామన్నా మట్టిరోడ్డు, గతుకులవీధి కన్పడకుండా మాయమైపోతే ఎంత సంతోషం కల్గుతుంది చెప్పండి?

ఈ దృష్టిలో చూసినప్పుడు ఈ సామూహిక టెండర్ల సమారాధన బహుగొప్పగా కన్పడుతుంది. కాని నెల్లూరు మునిసిపాలిటీ ఆర్థికపరిస్థితిదృష్ట్యా చూస్తేమాత్రం ఇదెంత పెద్ద ప్రహసనమో చెప్పకనే అర్థమైపోతుంది.


నెల్లూరు మునిసిపాలిటీలో ఖజానా ఎప్పుడో ఖాళీఅయిపోయింది. ఆ మాటకొస్తే రాష్ట్రంలో ఏ మునిసిపాలిటీ పరిస్థితి చూసినా అంతే! రాష్ట్ర ప్రభుత్వంనుండి రావలసిన గ్రాంట్లు రాకపోవడంవల్ల

> నెల్లూరు మునిసిపాలిటీలో 3 కోట్ల రూపాయల పనులకు టెండర్లు ఆమోదించారు, కానీ 30లక్షల డబ్బుకూడా లేదు!

కేవలం ఇళ్ళపన్నులతో, ఇతర చిల్లర మల్లర ఆదాయంతో కాలక్షేపం చేస్తున్నారు. రెండునెలలనుండి నెల్లూరు మునిసిపాలిటీలో జీతాలివ్వడానికికూడా కటకటలాడిపోతున్నారట. ఈ పరిస్థితిలో ఇంతింత భారీపనులు చేపట్టడం సాధ్యమా?

బడ్జెట్ దృష్ట్యా చూసినాకూడా ఇది విచిత్రమైన పనిగా కన్పడుతున్నది. బడ్జెట్‌లో ఈ ఏడాది రోడ్లకోసం కేటాయించిన సొమ్ము కోటి 90 లక్షలు మాత్రమే. అందులోనూ పాతరోడ్లపనులు

-కారవ 10వ పేజీలో

మా ఇంటి దివ్యజ్యోతి - మా ఆత్మబంధువు
పేద ప్రజల జీవనజ్యోతి
ఈనాటి మా అభివృద్ధికి కారకుడు

# కె. వి. ఆర్.

కలవకూరి వెంకటరెడ్డిగారి

## పదునాల్గవ వర్ధంతి

20-7-1989 తేది గురువారం
కె. వి. ఆర్. గారి సమాధి తోటలో జరుగును.
వారి పవిత్రాత్మకు

శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము

-కె. వి. ఆర్. బ్రదర్స్ అండ్ సన్స్

# శల్యసారథ్యం

(మొదటి పేజీ తరువాయి)

వ్యవహారశైలితోనే చెన్నారెడ్డిగారిపట్ల ప్రతికూల ప్రచారం జరుగుతున్న విరసనలు, కాంగ్రెస్ వాదుల్లో మధ్య జరగాలి; అయిన వ్యవహారం శీఘ్రంగా ప్రధాని రాజీవ్‌గాంధీ తీవ్ర అసంతృప్తి, ఆకారణంగానే గుర్తిస్తున్నా నని గుసగుసలు. చెన్నారెడ్డి అధ్యక్షుడైన తర్వాతం నిత్యం జరుగుతున్న సంఘటనలు, పర్యవేక్షణ లేకుండా పరిపాలన వ్యక్తికి పోతుండా చేయబడుతున్నాయని, అ విష యాన్ని ఆయన ఆలస్యంగా తెలుసుకొన్నా రని చెప్తున్నారు. ఒక్క ఆంధ్ర ప్రదేశ్ లోనే కాదు, ఆయనకు బాధ్యతలు అప్ప గించబడిన ప్రతిరాష్ట్రంలోను కె. ఎజ్. సింగ్ వ్యవహరించినతీరు లోపభూయిష్ఠ గానో, పార్టీలో గ్రూపుల పెంచేదిగానో, పార్టీని నష్టపరిచేదిగానో వున్నదనే భావం తోనే ఆయన పదవినుండి కొన్నిరాష్ట్రా లను తొలగించి, ఆయన ప్రాధాన్యతను తగ్గించారనికూడా అంటున్నారు.

నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ అధ్యక్షు లను మార్చడానికి చెన్నారెడ్డిగారికి ఢిల్లీ ప్రభుత్వం అనుమతి ఇచ్చారన్న మాట యదార్థంకాదని, రెడ్డిగారు తనంతట తానుగానే ఈ చర్య తీసుకున్నట్లు ఢిల్లీ వర్గాలు చెప్పివేశాయి. స్థానికుల అభిప్రా యాలు తెలుసుకోకుండా, బలాబలాలను గమనించకుండా, హైదరాబాదులోకూర్చుని ఏకపక్షంగా నియామకాలు గావించి, అలజడి సృష్టించి, కాంగ్రెస్ వాదుల్లో అనైక్యతకు దోహదమిచ్చి, చెన్నారెడ్డి తనకు పెద్దసమస్య సృష్టించారని అగ్రనాయ కులు భావిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలు స్తున్నది. నల్గొండ జిల్లాలో తలెత్తిన వ్యతిరేకతలను సర్దుబాటుచేయడం ఎట్లా అనేదే అగ్రనాయకుల సమస్య. చెన్నా రెడ్డి నియమించినవారిని ఢిల్లీ మార్చక పోవచ్చు; కాని వ్యతిరేకులను సమరసంగా సర్దుబాటుచేసుకునే బాధ్యతను అగ్రనాయ కులు చెన్నారెడ్డిమీదనే పెట్టినట్లు, అసం తృప్తులైనవారిని ప్రతిమలాడుకొనిఅయినా దగ్గరతీసుకోవలసిన భారం చెన్నారెడ్డిగారి మీద పడిందని అనుకొంటున్నారు. కాని అందరికంటే తాను అధికజ్ఞుడనుకునే చెన్నా రెడ్డి అగ్రనాయకుల సలహాను ఎంతవరకు పాటిస్తారోననే సందేహం లేకుండాపోలేదు.

లవిష్యత్తులో చెన్నారెడ్డి పట్ల అగ్ర నాయకుల వైఖరి ఏ విధంగా వుంటుంది అనే సమస్య హైదరాబాదులో చర్చనీ యాంశంకాగా, ఢిల్లీలో ఆలోచనాంశంగా వున్నదని విషయజ్ఞుల భోగట్టా. అగ్ర నాయకులు సంకటస్థితిలో పడిపోయారు. చెన్నారెడ్డిని తమ అదుపు ఆజ్ఞలలో పెట్టుకోలేరు; అయన్ను తీసివేయనూలేరు. ఎన్నికలు సమీపిస్తున్న ఈ సమయంలో ప్రతి అడుగు ఆచితూచి వేయవలసిన అవ సరం వుంటుంది. ప్రదేశ్‌కాంగ్రెస్ అధ్య క్షుడుగా చెన్నారెడ్డి నియామకంలో ప్రధాన భూమికను వహించిన కొందరు అంధ్రి మంత్రులుకూడా ఇప్పుడు ఆయన పట్ల అంత సుముఖంగా లేరంటున్నారు. కాని చేసింది తాముకాబట్టి కొంతకాలం మౌనం వహించక తప్పదు. ఇందిరాగాంధీ రోజుల నుండి తమకు సరిపడనివారిని వైదొలగిం చుకోడానికి హైకమాండుఅనుసరించేమార్గం ఒకటుంది. పార్టీలోసమస్యలు సృష్టించడం, వాటిలో వానినిపరికించడం, తరుచుగా తప్పుకునే పరిస్థితులు కల్పించడమో, అది బాధ్య పరిస్థితుల్లో చేయవలసివచ్చిందని తాము తొలగించడమో జరుగుతుండేది. చెన్నారెడ్డిగారు చెవరగా తయారైతే, ఆయన కవితీపు వానికి సరిపడక పోతే అన వాయితీగా వస్తున్న ఆ సూత్రాన్ని వర్తింపజేస్తారేమోనని పూహాగానాలు లేక పోలేదు.

మెత్తానికి చెన్నారెడ్డి నియామకం ఏ దుర్లగ్నాన జరిగిందోగాని, ఆయన కాలు పైటపెడితే కాంగ్రెస్ సమావేశాలలో తగ్యాలు రావిక్కగానేవున్నాయి. హైదరా బాదులో అగ్రనాయకుల సమక్షంలో పాకరంటమైన తిరుగుబాటు, చిత్తూరులో తలలు పగులగొట్టుకునేవరకు పోయింది. కరీంనగర్‌లో సభే జరుపుకోలేకపోయారు. విశాఖపట్టణంలో వేదికనే ఆక్రమించి ప్రోటంరాజును పరాభవించారు. అనకా పల్లిలో అదేజరిగింది. శ్రీకాకుళంలో పార కాంగ్రెస్‌వాదియైన బొడ్డేపల్లి రాజగోపాల రావు చెన్నారెడ్డి సాధ్యాన్యత ఇస్తున్న కొత్తవారిపట్ల తీవ్ర నిరసనను వ్యక్తంచేశా రని తెలిసింది. విశాఖపట్టణం పీలేరులో శ్రీ మాదాసు గంగాధరంను గంటాపట్టిం చిన పురం తాన్ని హైదరాబాదులో ప్రత్యే కంగా చెప్పుకుంటున్నారు. ఆయన చెన్నా రెడ్డిగారి పర్యటనలలో అంటిపెట్టుకొని వుంటున్నారట. ★

## నెల్లూరుముచ్చట్లు

(10వ పేజీ తరువాయి)

కాలాన్ని వినియోగించుకోవాలని కోరు తున్నారు. రోటరీ అధ్యక్షుడు శ్రీ ఎల్లసిరి గోపాలరెడ్డి.

### నెల్లూరు బజారు

| | | | |
|---|---|---|---|
| మొలగొలుకు (9672) | పుట్టి | | 3000.00 |
| ,, (9674) | | | 2100.00 |
| బి. ఆర్. 20 | ,, | | 1900.00 |
| సున్నాలు | ,, | | 1800.00 |
| బంగారం సవర | (8 గ్రా.) | | 2850.00 |
| వెండి 10 గ్రాములు | | | 87.00 |


**NLR 28600**

మొలగొలుకు విత్తనములు

మా దగ్గర ఉన్నవి

N. V. R. Reddy,
12/497, G. V. S. R. Street,
Near Municipal Office
Nellore.
Phone: 4987


## స్థలం అమ్మబడును

1) నెల్లూరు జేమ్స్‌గార్డెన్‌లో డోర్ నం. 15/781, గల మూడు 80 అంకణముల స్థలం, అందులోని 8 అంకణముల షెడ్డు అమ్మబడును.

2) నెల్లూరు బాలాజీనగర్‌లో 40 అంక స్థలం అమ్మబడును. వివరములకు :

కె. సుబ్బారెడ్డి
పెళ్ళకూరు అనసూయమ్మ
కల్యాణమండపం ఎదురుగా,
6.202.10, పప్పులవీధి,
స్టోన్‌హవుస్‌పేట, నెల్లూరు-2.
ఫోన్ : 6650.

## గూడూరు సబార్డినేట్ జడ్జి కోర్టులో

E. P. No. 19 of 1988

O. S. No. 14 of 1984

ఆంధ్రా బ్యాంకు, నెల్లూరు -డి.హో.

Vs.

4. అంథోటి రమణమ్మ వగైరాలు -జడ్జిమెంటు డెటార్లు

4వ జె.డి.కి యాలం నోటీసు

ఈ నెంబరు అడుమానం డిగ్రీని డిక్రీ హోల్డరు మీ వగైరాలపై అమలుకు కోరి మీ దాఖాకు అడుమానం ఆస్తిని వేలంకు ఉత్తరువు చేయమని కోరినందున ఇందుకు మీకేమైనా ఆక్షేపణలున్నయెడల తెలుపు కొనుటకున్నూ యాలం షరతులు నిర్ణ యించుటకున్నూ 2-8-1989 తేది పగలు 10.30 గంటలకు పై కోర్టువారి యెదుట హాజరై తెలుపుకొనవచ్చును. లేనియెడల ఈ విషయము మీ పరోక్షములో తీర్మా నించబడును.

-పి. ప్రభాకరశాస్త్రి
డి.హో. అడ్వొకేటు


National నిప్పో స్పెషల్

నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరికొత్తగా 'టాప్‌సీల్'తో నాణ్యతకి సంబంధించిన I.S.I. చిహ్నంతో వస్తుంది. టాప్‌సీల్ వున్న మొట్టమొదటి పేపర్ ల్లాట్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధి చెందిన మట్సుషిట ఎలక్ట్రిక్ - జపాన్ వారి (నేషనల్ పానసోనిక్ టెక్నిక్స్ ప్రొడక్ట్స్ తయారీ దారులు) సాంకేతిక విధానంతో తయారు చేయబడి, అత్యుత్తమంగా పని చేస్తుంది. దీర్ఘకాలం మన్నుతుంది.




National నిప్పో స్పెషల్

ప్రపంచ ప్రసిద్ధి చెందిన
జపాన్‌లోని మట్సుషిటా ఎలక్ట్రిక్ వారి
సాంకేతికవిధానంతో తయారుచేయబడింది

# N నారాయణ కోచింగ్ సెంటర్

14/72, హరనాథపురం, నెల్లూరు-524003. ఫోన్ : 2052

## రాష్ట్రంలోగల మొత్తం ఇంజనీరింగ్ సీట్లలో
## 12 శాతానికి పైగా సీట్లు సంపాదించిన

# ఏకైక అగ్రశ్రేణి విద్యాసంస్థ

EAMCET-89 కు మా కోచింగ్ సెంటర్లో శిక్షణపొంది గవర్నమెంటు కళాశాలలలో

**ఓపన్ కాంపిటీషన్‌లో 100 కు పైగా: రిజర్వేషన్‌తో కలిపి 200 కు పైగా**

ఇంజనీరింగ్ మరియు మెడికల్ విద్యార్థినీ విద్యార్థులు అఖండవిజయాన్ని సాధించారని తెలియజేయుటకు సంతోషిస్తున్నాము.

విజయం సాధించిన విద్యార్థులలో గవర్నమెంటు కళాశాలలో చేరబోవు కొందరి వివరాలు క్రింద తెలియజేస్తున్నాము. మిగతావారి వివరాలు తెలిసినవెంటనే ప్రకటించగలము.

| హాల్‌టికెట్ నం. | ర్యాంక్ | పేరు |
|---|---|---|
| 67898 | 20 | కె. అరుణ్‌కృష్ణ |
| 48672 | 31 | ఎన్. బ్రిజ్‌వినోద్ |
| 60802 | 60 | ఎన్. శ్రీకాంత్ |
| 60087 | 79 | కె. రవికాంత్ |
| 85071 | 127 | ఇ. శ్రీకాంత్‌రెడ్డి |
| 40617 | 144 | కె. ఎల్. ఎమ్. ప్రసాద్ |
| 95989 | 160 | యం. రాంబాబు |
| 56165 | 164 | డి. జె. లక్ష్మిప్రతాప్ |
| 44781 | 182 | ఎస్. ఎమ్. వి. దివాకర్‌వర్మ |
| 55414 | 191 | యమ్. రాఘవేంద్రకుమార్ |
| 92987 | 206 | యం. ధనుంజయుడు |
| 54061 | 282 | |
| 88219 | 278 | పి. వి. ఆర్. అనిల్‌కుమార్ |
| 22288 | 861 | పి. యమ్. రాజేంద్రప్రసాద్ |
| 98102 | 899 | టి. రాజీసంయుక్త |
| 55058 | 408 | కె. వి. బి. మురళీకృష్ణరావు |
| 54156 | 452 | పి. బి. యస్. కళ్యాణచక్రవర్తి |
| 28854 | 495 | యం. శ్రీనివాసరావు |
| 48898 | 500 | ఇ. జాన్ జయప్రసాదరావు |
| 54255 | 509 | కె. వీరయ్య |
| 18842 | 570 | పి. పద్మ |
| 54187 | 575 | ఆర్. శ్రీనివాసరావు |
| 48988 | 598 | పి. శ్రీనివాసులు |
| 27670 | 688 | పి. రమేష్‌కుమార్ |
| 48255 | 642 | యం. శివలింగేష్ |
| 42748 | 648 | కె. టి. శ్రీనివాసరావు |
| 61474 | 665 | జె. కిరణ్‌కుమార్ |
| 58577 | 708 | కె ఆర్. కె. ఫణీంద్రసాయి |
| 40191 | 714 | కె. శ్రీరామ్ |
| 46248 | 780 | వి. శ్రీరంగనాధ్ |
| 54610 | 748 | ఎ. వెంకటసుబ్బారావు |
| 49570 | 748 | డి. ఆర్. పి. చక్రవర్తి |
| 82188 | 757 | కె. వినీల్ |
| 42863 | 767 | వై. ఏడుకొండలు |
| 58927 | 777 | బి. నాగేశ్వరాచారి |
| 88268 | 811 | వి. మహేందర్ |
| 58476 | 838 | వి. లక్ష్మిరెడ్డి |
| 10158 | 847 | యం. సదాశివయ్య |
| 54552 | 882 | కె సుధాకర్‌రెడ్డి |
| 60279 | 916 | యన్. సుధాకరరెడ్డి |
| 54868 | 947 | బి. శ్రీధర్‌రావు |
| 90848 | 980 | పి. వి. యస్. కుమార్‌రాజా |
| 80258 | 987 | కె. వేణుమాధవరెడ్డి |
| 86620 | 1071 | సి. హెచ్. రమేష్ |
| 87015 | 1085 | యమ్. శ్రీధర్ |
| 54505 | 1149 | పి సుధాకర్ |

## 1990 EAMCET కు లాంగ్‌టర్మ్ బ్యాచ్‌లు ప్రారంభం

మొదటి బ్యాచ్ 26-8-89 రెండవ బ్యాచ్ 24-10-89

సీటు కావలసినవారు రూ 100/- M. O. లేక డి. డి. ద్వారా పంపి సీటు రిజర్వు చేసుకొనవచ్చును. విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా హాస్టలు వసతి కలదు. హాస్టలు వసతి కావలసినవారు స్వయముగా సంప్రదించవలెను.

గమనిక: మా కోచింగ్ సెంటర్‌లో EAMCET 89 కి శిక్షణ పొంది ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులు వారియొక్క హాల్ టిక్కెట్టు నంబరు, ర్యాంక్, ఫోటో వెంటనే పంపగోరుచున్నాము.

-కరెస్పాండెంట్.

Edited, Printed & Published by N. Dolendra Prasad at the Zamin Ryot Press, - Nellore 524 001